VISALAANDHRA VIJAYAWADA Phone No 276

విశాలాంధ్ర

4 పేజీలు ఒక అణా రిజిస్టర్డు నెం A 193

సంపుటి 5 ★ విజయవాడ. మంగళవారం - ఆగస్టు 21, 1956 ★ సంచిక 128

700098

'లిబర్టీబ్రాండ్' స్టెయిన్‌లెస్‌స్టీల్ పాత్రలను ఎల్లప్పుడూ వారి మీవంటఇల్లాలు నవీన శోభతో ఉంచుతుంది
Liberty STAINLESS STEEL
MANUFACTURERS
PEARL STAINLESS STEEL AGENCIES
DANDEKAR BLDG 220 CHARNI RD BOMBAY 4

ఉత్తర ప్రత్యుత్తరాలు ఇంగ్లీషులోనే.

అహమ్మదాబాద్‌లో 13 వ రోజున కూడా హర్తాల్

అహమ్మదాబాద్, ఆగస్టు 20

స్వాతంత్ర్యోద్యమ నిర్మాణానికి నిరసన ప్రదర్శనలు ప్రారంభమై నేడు పదవరోజు. ఈ రోజున కూడా అహమ్మదాబాద్‌లో పూర్తి హర్తాల్ జరిగింది. కొద్దిగా మిల్లులు మాత్రం పని చేస్తున్నాయట.

'లక్కరాజు కమిటీ సిఫార్సులు పూర్తిగా అభివృద్ధినిరోధకమైనవి'

కౌల్దారీ బిల్లుపై శాసనసభ చర్చలో శ్రీ కాళేశ్వరరావుగారి విమర్శ

బిల్లును సెలెక్టు కమిటీకి పంపాలని రెవెన్యూ మంత్రిగారి ప్రతిపాదన

[విశాలాంధ్ర విలేఖరి]

కర్నూలు, ఆగస్టు 20

"లక్కరాజు కమిటీవారి సిఫార్సులు కేవలం అభివృద్ధి నిరోధకమైనవని నా అభిప్రాయం" అని అయ్యదేవర కాళేశ్వరరావుగారు నేడు ఆంధ్ర శాసనసభలో కౌల్దారీ బిల్లుపై ప్రసంగిస్తూ తీవ్రంగా విమర్శించారు.

నేడు ప్రశ్నోత్తరాల అనంతరం రేపు సరిగా ఇప్పటి పరిస్థితికే స్థిరీకరణ మంత్రి చంద్రమౌళిగారు కౌల్దారీ బిల్లును సెలక్టు కమిటీకి పంపాలని తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ ఆ బిల్లును ఎందుకు తేవాలసివచ్చిందో వివరించారు.

లక్కరాజు కమిటీ నిబంధన కొలబడగానే కౌల్దారుకు తొలగిస్తారనే భయం వ్యాపించిందని అందువల్ల ప్రభుత్వం ఆర్డినెన్సు తీసుకొని వచ్చిందని ఆయన అన్నారు. ఆ ఆర్డినెన్సు స్థానే ఈ బిల్లు తెచ్చామని ఈబిల్లు ప్రకారం ఇప్పటి కౌలుకన్న ఎక్కువ భాగాన్నే కౌలుదారుకు ఇస్తున్నామని చెప్పారు.

లక్కరాజు కమిటీవారి సిఫార్సులలో కౌల్దారు రక్షణకు సంబంధించిన సిఫార్సులప్రకారం ఈబిల్లునుతయారు చేశామన్నారు. ఆ నిబంధనపై అభిప్రాయాలు చాలావచ్చాయన్నారు. ఆ కమిటీలో సభ్యులు అనుభవజ్ఞులూ రైతాంగ వ్యవహారాలను అవగతం చేసుకొన్న పెద్దలూనని తమ అభిప్రాయం అన్నారు. అందు వల్ల ఆ నిబంధనను ఆమోదించాలని కోరుతున్నాను.

తర్వాత దర్శనం కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ యల్లమందా రెడ్డిగారు ప్రారంభించారు.

కౌల్దార్లు భూస్వాములందులు అవకాశానికి, అవకాశం కలుగకపోయేలాగని ప్రణాళిగా సంతోషంపాయి కేంద్ర ప్రభుత్వం చెబుతూవుంటే ఆంధ్ర ప్రభుత్వం కౌల్దారీ విధానాన్ని శాశ్వతము చేయడానికి ప్రయత్నిస్తున్నదని శ్రీ ఎల్లమందా రెడ్డిగారు విమర్శించారు.

రైతు కనీసం అయిదు స్టాండర్డు ఎకరాలలో సాగు చేసుకోవడానికి హక్కు వుండాలని ఆయన సూచించారు. కౌలు రేట్లను తగ్గించాలని ప్రజాతీర సంఘంవారు చేసిన సూచనలను ప్రభుత్వం ఖాతరు చేయలేదని విమర్శించారు.

సెలెక్టు కమిటీ సభ్యులు

ఆంధ్రమంత్రిగారు ప్రతిపాదించిన తీర్మానాన్ని ఆమోదించి సభవారు బిల్లును సెలక్టు కమిటీకి పంపడానికి అంగీకరించారు. సెలెక్టు కమిటీవారు ఈ నెల 22 తేదీ సాయంత్రానికల్లా ఈ బిల్లును సభవారికి తిరిగి సమర్పించవలసి వుంది.

సెలెక్టు కమిటీలో వున్న సభ్యులు వీరు.

శ్రీయుతులు రమణయ్యనాయుడు, చెన్నకేశవరావుగారు, వేముల మూర్తయ్య, జిన్నూరు దాసు, కృష్ణారావు, కృష్ణంరాజు బజాన్దర్, గాతు లచ్చన్న, కల్లూరి చంద్రమౌళి, టి ఎస్ అప్పారావు, విజయభాస్కరరెడ్డి, పిల్లలమర్రి వెంకటేశ్వర్లు, వెంకటరామరాజు, పి వి కృష్ణారావు, కె రత్నసభాపతి, ఎం. సత్యనారాయణ రాజాగార్లు.

తర్వాత శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావుగారు ప్రసంగిస్తూ లక్కరాజు కమిటీ నిబంధనను తీవ్రంగా విమర్శించారు.

భూమి గరిష్టపరిమితి నిర్ణయాన్ని కాదనడం లేదనీ, కౌలు చెల్లింపేవిషయంలో ఒక నెల మాత్రమే వ్యవధి ఇచ్చారు. ఇంత తక్కువ వ్యవధిలో చెల్లించాలి కౌల్దారు పరిహారం చెల్లించి తన భూమికి భాగంలు కాగల అవకాశాన్ని కల్పిస్తూ చట్టం చేయాలి. ప్రస్తుతానికి ఈ ప్రభుత్వం అలాంటి చట్టం చేయలేదు. అది కనీసం నిజాయితీగా నైనా జరగాలి అని శ్రీ కాళేశ్వరరావుగారన్నారు.

శ్రీ అయ్యపు రెడ్డిగారు (కాం) ప్రసంగిస్తూ కౌలురేటు విషయంలో రెవెన్యూ డివిజనల్ అధికారు తీర్పు ఆలస్యాల పర్యంతరంఅయినలో వుండడం భూస్వామికి కౌలుదారుకు మధ్య కలతలకు కారణమన్నారు.

శ్రీ వరకవి పాపయ్యగారు (కాం) కౌలురేటు పంటలో ఇన్నోవంతు అని నిర్ణయించేశాక కౌలుదారులో నిర్ణయించడం మంచిదన్నారు.

శ్రీ కుర్వాకుల వెంకటరత్నం గారు (కమ్యూ) దీనివల్ల కౌల్దారులు రక్షించబడే ప్రభుత్వ వుద్దేశమైతే దీన్ని గత కాలానికి కూడా వర్తింప చేయాలన్నారు.

గత మూడు నాలుగేళ్లలోనూ ఎకరలో కౌలుదార్లు చేదుకుల అయ్యారన్నారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారు (స్వ) అయిదెకరాల లోపు భూభాగమందుల తమ స్వంతసేద్యానికి భూమిని తీసుకొనడానికి అవకాశం వుండాలన్నారు.

శ్రీ ప్రకడ కోటయ్యగారు (కాం) చేపుకులకు సంబంధించిన మార్గాలను చాలా కరకుగా అమలు జరపాలన్నారు.

ఎందుకు పొందుపరచలేదో తెలియటం లేదు.

కౌలు చెల్లింపేవిషయంలో ఒక నెల మాత్రమే వ్యవధి ఇచ్చారు. ఇంత తక్కువ వ్యవధిలో చెల్లించడం అన్యాయం. ఈ వ్యవధిని పెంచాలి. కౌల్దారు పరిహారం చెల్లించి తన భూమికి భాగంలు అవకాశాన్ని కల్పిస్తూ చట్టం చేయాలి. ప్రస్తుతానికి ఈ ప్రభుత్వం అలాంటి చట్టం చేయలేదు. అది కనీసం నిజాయితీగా నైనా జరగాలి అని శ్రీ కాళేశ్వరరావుగారన్నారు.

శ్రీ అయ్యపు రెడ్డిగారు (కాం) ప్రసంగిస్తూ కౌలురేటు విషయంలో రెవెన్యూ డివిజనల్ అధికారు తీర్పు ఆలస్యాల పర్యంతరంఅయినలో వుండడం భూస్వామికి కౌలుదారుకు మధ్య కలతలకు కారణమన్నారు.

శ్రీ వరకవి పాపయ్యగారు (కాం) కౌలురేటు పంటలో ఇన్నోవంతు అని నిర్ణయించేశాక కౌలుదారులో నిర్ణయించడం మంచిదన్నారు.

శ్రీ కుర్వాకుల వెంకటరత్నం గారు (కమ్యూ) దీనివల్ల కౌల్దారులు రక్షించబడే ప్రభుత్వ వుద్దేశమైతే దీన్ని గత కాలానికి కూడా వర్తింప చేయాలన్నారు.

గత మూడు నాలుగేళ్లలోనూ ఎకరలో కౌలుదార్లు చేదుకుల అయ్యారన్నారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారు (స్వ) అయిదెకరాల లోపు భూభాగమందుల తమ స్వంతసేద్యానికి భూమిని తీసుకొనడానికి అవకాశం వుండాలన్నారు.

శ్రీ ప్రకడ కోటయ్యగారు (కాం) చేపుకులకు సంబంధించిన మార్గాలను చాలా కరకుగా అమలు జరపాలన్నారు.

తుంగభద్ర ఎగువకాలువ ఆయకట్టు మారబోదు

— సంజీవరెడ్డిగారి ప్రకటన

(విశాలాంధ్ర విలేఖరి)

కర్నూలు, ఆగస్టు 20

తుంగభద్ర ఎగువ కాలువ నీటి పంపిణీ విషయంలో ఆంధ్ర, మైసూరు ప్రభుత్వాలకు మారిన ఒప్పందంవల్ల ఎగువకాలువ ఆయకట్టులో మార్పేమీ వుండబోదని ఉప ముఖ్యమంత్రి శ్రీ సీతా సంజీవరెడ్డిగారు నేడు శాసన సభలో శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు గారు అడిగిన ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

అసలు కాంగ్రెసు సభ్యుడు శ్రీ కోటారెడ్డిగారు రాయదుర్గం కాలువ కాలువ తుంగభద్ర ఎగువ కాలువకంటే ఎంత ప్రాముఖ్యత వహిస్తుంది అని తొలుత ప్రశ్నించారు.

దానికి ఉపముఖ్యమంత్రి సమాధానం ఇస్తూ రాయదుర్గం కాలువ కాలువ తుంగభద్ర ఎగువ కాలువ ఆయకట్టు 26500 ఎకరాలు వుంటుందన్నారు.

అందుమీద శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లుగారు లేచి ఈ ఆయకట్టు కన్న తొలుతటేనిన అంచనాల ప్రకారంగా లేక ఆంధ్ర మైసూరు ప్రభుత్వాలకు ఒప్పందం తరువాత తర్వాత జేసిన అంచనా ప్రకారమా అని ప్రశ్నించారు. ఉభయ ప్రభుత్వాల ఒప్పందంవల్ల ఆయకట్టు ఏమైనా మారుతుందా అని అడిగారు. ఆ ప్రశ్నకు శ్రీ సంజీవరెడ్డిగారు పై విధంగా సమాధానం ఇచ్చారు.

నాగార్జునసాగరం కుడికాల్వ

శ్రీ స్వర్ణ వేమయ్య మంద పాటి జానిరెడ్డిగార్లడిగిన మరొక ప్రశ్నకు సంజీవరెడ్డిగారు సమాధానం చెప్పుతూ నాగార్జునసాగరం కుడి కాల్వ ప్రథమ దశలో 11500 క్యూసెక్కుల జలప్రవాహానికి అనువుగా తవ్వుతారని చెప్పారు.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు ప్రభుత్వం మొదటి దశలో మంజూరు చేసిందా లేక సభవారు ఆమోదించిన తర్వాతనా అని ప్రశ్నించారు. మొదటి దశను రెండవ దశకుకూడా ఒకసారే మంజూరు చేయించుకొని అందులో మొదటిదశ పనిని ప్రారంభించడానికి సంకల్పించారా?

శ్రీ సంజీవరెడ్డి కేంద్రప్రభుత్వం మొదటిదశకే మంజూరు చేయబోతోంది. రెండు దశలను మంజూరు చేయించడానికి మా ప్రయత్నాలు చేస్తున్నాం.

అసలు శ్రీ వేమయ్యగారు, జానిరెడ్డిగారు కాగాన్నుగా మారం పడి కాలువను 21 వేల క్యూసెక్కుల జల ప్రవాహానికి అనువుగా తవ్వుతారా లేక 7500 క్యూసెక్కుల జలప్రవాహానికి వీలుగా తవ్వుతారా అని ప్రశ్నించారు.

ఆ ప్రశ్నకు సంజీవరెడ్డిగారుపై సమాధానం చెప్పుతూ రెండుదశలలోనూ మొత్తం 21 వేల క్యూసెక్కుల జల ప్రవాహానికి వీలుగా తవ్వుతారన్నారు.

కందలేరు రేవు

మరొక సభ్యుని ప్రశ్నకు శ్రీ సంజీవరెడ్డిగారు సమాధానం ఇస్తూ నెల్లూరుజిల్లా కందలేరు మైసూరులోని అభివృద్ధికి కేంద్రం 2 లక్షల 90 వేల రూపాయలు కేటాయించిందన్నారన్నారు. దాని అభివృద్ధికి 49 లక్షల వ్యయం కాగల అవకాశం వుందని అన్నారు.

ఇంతకు ముందటి గ్రామపంచాయితీల ఎన్నికలు సెప్టెంబరులోగా ముగిసిన తర్వాత కొత్త పంచాయితీలను వెలకొల్పే కార్యక్రమం ప్రారంభిస్తామని, ఇప్పటికి 1107 పంచాయితీలకు ఎన్నికలు జరిగాయని చెప్పారు.

ఫీల్డులేబరు సొసైటీలకు పెట్టుబడి సంస్థ

రాష్ట్రంలోని ఫీల్డులేబరు సహకార సంఘాలకు ఒక పెట్టుబడిసంస్థను స్థాపించాలన్న సమస్యను పరిశీలించగలమని సహకారశాఖామంత్రి సంజీవయ్యగారు ఒక ప్రశ్నకు సమాధానం చెప్పారు.

ఈ సమాధానభాగాలు సభ్యులంగా చేస్తుకోవలసిందని కూడా సెంట్రల్ బ్యాంకులకు అవకాశాలు పంపామన్నారు.

ఇంకొక ప్రశ్నకు సంక్షేమశాఖామంత్రి గారు లచ్చన్నగారు జవాబిస్తూ, కూలీ పనివారికోసం ఉపశాలచట్టాన్ని పర్తింపజేసే విషయాన్ని గురించి కేంద్ర ప్రభుత్వం ఆలోచిస్తోందన్నారు. ఈ చట్టాన్ని కూలీవారికి వర్తింపజేయడం తమకు సమ్మతమేనని కేంద్రానికి ఆంధ్ర ప్రభుత్వం తెలిపిందన్నారు.

మొరార్జీదేశాయి సభకు అహ్మదాబాద్ పౌరులవేల

తన ప్రసంగాన్ని ప్రజలు వినడానికి రాలేదని శ్రీ మొరార్జీచే విరాహారదీక్ష ప్రారంభం

ద్విభాషా రాష్ట్రానికి గుజరాత్ కాంగ్రెసు ఆమోదం

అహమ్మదాబాద్, ఆగస్టు 20

శ్రీ మొరార్జీ దేశాయి ఉపన్యసించదలచిన బహిరంగసభకు నేడు అహమ్మదాబాద్ పౌరులు బహిష్కరించి ద్విభాషా రాష్ట్ర నిర్ణయానికి నిరసన తెల్పారు. తన ప్రసంగాన్ని శాంతియుతంగా వినడానికి పౌరులు రానంత వరకు తాను ఆహారం తీసుకోనని శ్రీ మొరార్జీ ప్రకటించారు.

గుజరాత్ ప్రదేశ్ కాంగ్రెసుకమిటీ నేడక్కడ సమావేశమై బొంబాయి ద్విభాషారాష్ట్ర నిర్ణయానికి మెజారిటీ వోట్లతో తన ఆమోదాన్ని తెలుపుతూ తీర్మానం చేసింది.

సమావేశానికి 110 మంది సభ్యులు హాజరయ్యారు. తీర్మానానికి వ్యతిరేకంగా పడిపుంది మాత్రమే వోటు చేశారు. వ్యతిరేకంగా వోటు చేసిన వారిలో గుజరాత్ ప్రదేశ్ కాంగ్రెసు ఉపాధ్యక్షుడు శ్రీ భోగిలాల్ లాలా, అహమ్మదాబాద్ నగర కాంగ్రెసు కమిటీ అధ్యక్షుడు శ్రీ త్రికమల్ పటేల్ వున్నారు.

ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ సమావేశంనుండి కొద్ది నిముషాల్లో బహిరంగసభకు వెళ్ళబోతున్న శ్రీ మొరార్జీ దేశాయికి సభకు పౌరులెవ్వరూ రాలేదని కబురు అందింది. దానితో ఆయన తన ఆమరణాంత నిరాహారదీక్షను ప్రకటించారు.

ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ సమావేశంలో తన నిర్ణయాన్ని ప్రకటిస్తూ శ్రీ మొరార్జీ దేశాయి యిలా అన్నారు "బహిరంగసభకు ఎవ్వరూ రాలేదని నేను విన్నాను. కాంగ్రెసు వర్కింగ్ కమిటీ ద్విభాషారాష్ట్ర నిర్మాణంపై తీసుకొన్న నిర్ణయాన్ని గుజరాత్ ప్రదేశ్ కాంగ్రెసు ఇప్పుడు ఆమోదించి ఫలితంగా అల్లర్లు జరుగకుండా కాపాడినందుకు సంతోషిస్తున్నాను. ఈ పరిస్థితిని గురించి చాలమందికి అందోళన కలగడం వల్ల నేను ఆమరణ నిరాహారదీక్ష చేయవలసి వచ్చింది.

"అలాంటి అవకాశంవుందని కూడా నాకు తెలుసు. అల్లర్లు ఫలితంగా మళ్లీ కాల్పులు కూడా జరుగవచ్చు. ఈ పరిస్థితిని గురించి చాలమందికి అందోళన కలగడం వల్ల నేను ఆమరణ నిరాహారదీక్ష చేయవలసి వచ్చింది.

"నాకు నిరాహారదీక్షలో సమ్మకంలేదన్న విషయం మీకు తెలుసు. కాని గుజరాత్ నేడు సర్వనాశనం అవుతున్నట్లు నాకు కనబడుతోంది. అది నాకు సమ్మతమయ్యేముందు నేను చావడం మేలనుకున్నాను."

ఈ ప్రకటనలేనిన శ్రీ మొరార్జీ దేశాయి మాట్లాడుతూ ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ సమావేశంలో పాల్గొనడానికి వచ్చిన కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ధేబర్ భాయి మాట్లాడుతూ యిలా చెప్పారు.

దేశంపట్ల తన కర్తవ్యాన్ని నెరవేర్చే ఉద్దేశ్యంతో ఇలాంటి తీవ్ర మైన చర్యను తీసుకోవాలని గత పదిరోజులుగా శ్రీ మొరార్జీ దేశాయి

(మిగతా 4 వ పేజీలో)

అహ్మదాబాదులో ప్రభుత్వ పక్షపాత ప్రవర్తన

లోకసభలో శ్రీ కె.కె. బసు విరామ తీర్మానం

న్యూఢిల్లీ, ఆగస్టు 20

బొంబాయి ద్విభాషారాష్ట్ర నిర్మాణాన్ని గుజరాత్ ప్రజలు వ్యతిరేకించడం, అహమ్మదాబాద్‌లో విస్తృత రూపంలో అందోళన రేగడం, శ్రీ ఎ కె గోపాలన్, శ్రీ హెచ్ వి కామత్ వంటి పార్లమెంటు సభ్యులనుకూడా అరెస్టులోనికి ప్రాంతాలకు వెళ్ళనీయక పోవడంవలన ఏర్పడిన పరిస్థితులను చర్చించాలంటూ కమ్యూనిస్టు సభ్యులు శ్రీ కె కె బసు లోక్‌సభలో తెచ్చిన విరామ తీర్మానాన్ని స్పీకర్ నిరాకరించారు.

తన తీర్మానాన్ని వివరిస్తూ బసు ఇట్లా అన్నారు.

"అల్లర్లకు మంచిచెడ్డల్ని గురించి నేను చర్చించబోవడంలేదు. దానిని కోర్టులు తేలుస్తాయి. ప్రభుత్వ సభ్యులూ, ప్రతిపక్ష సభ్యులూ మధ్య అసహ్యకరమైన పక్షపాతం చూపిస్తున్నారు. శ్రీయుతులు గోపాలన్, కామత్ గార్లకు కమ్యూనిస్టులకు అనుమతులు కూడా ఇవ్వడానికి నిరాకరించారు. కాని ముఖ్యమంత్రి బహిరంగసభ జరుపుకోవడంకు 144 సెక్షన్ కూడా అడ్డంరాలేదు."

శనివారం పట్టుపట్టిస్టాక్‌లోని వారోవాల్ అనేచోట కొట్లాటలు రేగి అయిదుగురు కాల్చివేయబడ్డారు.

రష్యన్ భాషలో "ఆంధ్రుల సంక్షిప్త చరిత్ర"

న్యూఢిల్లీ, ఆగస్టు 18

శ్రీ యేటుకూరు బలరామమూర్తిగారు వ్రాసిన "ఆంధ్రుల సంక్షిప్త చరిత్ర" ఈ ఏడాది రష్యన్ భాషలోకి అనువదించి ప్రచురించిన పుస్తకాలలో ఒకటిగా టాస్ వార్తా సంస్థ ప్రకటిస్తుంది.

శ్రీ బలరామమూర్తి విశాలాంధ్ర దినపత్రిక పత్రికా సంపాదకులలో ఒకరు. ఈయన వ్రాసిన "ఆంధ్రుల సంక్షిప్త చరిత్ర" రంగేళ్ళలో మూడు ముద్రణం పొంది తెలుగు పుస్తకాలు పునర్ముద్రణ భాగ్యం పొందిన కొద్ది గ్రంథాలలో స్థానం సంపాదించుకొంది.

ఇదివరకే భారతీయ రచయితల పుస్తకాలు చాలా ఈ ఏడాది రష్యన్ పాఠకులకు అందచేయబడ నున్నాయని ఆ వార్తా సంస్థ ప్రకటిస్తుంది.

ఢిల్లీలో సూయజ్ దినోత్సవం

అఖిలభారత శాంతిసమితి ఆధ్వర్యాన

న్యూఢిల్లీ, ఆగస్టు 20

సూయజ్ కాలువను జాతీయం చేసినందుకు అభినందిస్తూ ఈజిప్టు అధ్యక్షుడు కర్నల్ నాజర్‌కు సందేశం పంపించాలని నేడిక్కడ అఖిలభారత శాంతిసమితి ఆధ్వర్యాన జరిగిన సూయజ్ దినోత్సవసభలో తీర్మానించారు.

ఈవివాదాన్ని పారదర్శకంగా పరిష్కరించడానికి లండన్ సభలో శ్రీ కృష్ణమీనన్ చేస్తున్న కృషిని అభినందించుతూ ఇంకొక సందేశం పంపించాలనికూడా సమావేశంవారు నిర్ణయించారు.

కార్యనిర్వాహక సభ్యులు పరిడేత్ సుందర్‌లాల్ సభకు అధ్యక్షతవహించారు. ఈజిప్టు సీరియా, ఇరాక్, సౌదీ అరేబియాల రాయబారులుకూడా సభకు హాజరయ్యారు.

కొన్ని రాజ్యాలు ఈజిప్టును తమ వైపుకు దానిని బలాలచే మిట్టుమట్టు జారుతున్న పరిస్థితిలో ఈజిప్టు జాతీయ స్వాతంత్ర్య పరిరక్షణకు కర్నల్ నాజర్ సాహసోపేతమైన పోరాటం సాగించుతున్నారనీ సభవారు అభినందించారు.

"అంతర్జాతీయ కంట్రోలు పేరుతో ఈజిప్టుపై ఏదో నిర్ణయాన్ని లండన్ సభలో అధికసంఖ్యాకులు రుద్దజూస్తే అందువలన అంతర్జాతీయ ఉద్రిక్తత పెరుగుతుంది. అందువలన ఏ పరిష్కార మార్గమైనప్పటికీ అది సూయజ్ కాలువపై ఈజిప్టు సర్వాధికారాలను అంగీకరించేదిగా ఉండాలి" అని శ్రీ కృష్ణమీనన్ సందేశం పంపాలని కూడా సభవారు నిర్ణయించారు.

శ్రీ సుందర్‌లాల్ సభలో ప్రసంగిస్తూ ఆసియా దేశాలన్నీ ఏకమై సూయజ్ కాలువపై ఈజిప్టు హక్కును బలపరచాలన్నారు. సూయజ్ కాలువపై అంతర్జాతీయ అధికారానికి ఆసియా దేశాలు అంగీకరించకూడదని అన్నారు. దీనిని అంతర్జాతీయాధికారం క్రిందకు తీసుకురావలసివస్తే, పెజాయాలకు తగ తగ సమదరజాదులనుకూడా జాతీయం చేయవలసి వుంటుందన్న సంగతి పశ్చిమరాజ్యాలు మరచిపోతున్నాయని ఆయన అన్నారు.

విజయవాడ సభలో తీర్మానం

విజయవాడలోని సూయజ్ కాంట్రాక్టు అకాడమీలో సూయజ్ దినోత్సవం జరిగింది. సమారు దండయాత్రీకులంతల అధ్యక్షత వహించారు. సభలో పలువురు విద్యార్థులు, మాస్టర్లు కూడా అధ్యాపకులు ఈజిప్టు సూయజ్ కాలువను జాతీయం చేయడం న్యాయ సమ్మతమైనదని అన్నారు.

సూయజ్ కాలువపై అంతర్జాతీయ అధికారం నెలకొల్పాలని పశ్చిమ రాజ్యాలు చేస్తున్న వాదన సరైనదైనది కాదని, ఒకవేళ ఈ సభలో అధికసంఖ్యాకులు ఆధారంగా నిర్ణయం చేసినా అది ప్రపంచ ప్రజాభిప్రాయానికి విరుద్ధమని సభలో తీర్మాని చారు.

ఆంధ్ర శాసన సభలో విరామ తీర్మానాలు

స్పీకర్ చే నిరాకరణ

కర్నూలు, ఆగస్టు 20

జమీందారీలు రద్దు, అయకట్టు ఎస్టేట్లలోని జలధారాలను, ఇతర మైనర్ ఇరిగేషన్ పనులను మరమ్మతు చేయలేదనీ, దానివల్ల ఏర్పడిన పరిస్థితులను చర్చించాలని కోరుతూ సోషలిస్టు సభ్యులు శ్రీ పట్టమ్మనాథరాజుగారు ప్రతిపాదించిన విరామ తీర్మానాన్ని ఆంధ్రశాసనసభ స్పీకరు శ్రీ కొక్కిలగడ్డ లక్ష్మీనరసింహం నిరాకరించారు.

జమీందారీలు రద్దులు వీళ్ళు కతిపిలా అక్కడక్కడున్న జలధారాల మరమ్మతులు గురించి ప్రభుత్వం కూడా భూస్వాములకూడా శ్రద్ధతీసుకోవడం లేదనీ, ఫలితంగా రైతులు బాధపడుతున్నారనీ శ్రీ పట్టమ్మనాథరాజు తన తీర్మానాన్ని వివరించారు.

చెరువులూ మరమ్మతులు ప్రభుత్వం కట్టగా పూర్తి కాకపోవడం వల్ల అన్నిచోట్ల ఒకేసారి అన్ని పనులూ పూర్తి చేయడం సాధ్యపడదని రెవెన్యూమంత్రి శ్రీ కె చంద్రమౌళి విమర్శకుల సమాధానం ఇచ్చారు.

స్పీకరు విరామతీర్మానాన్ని నిరాకరించారు. వరదలపై చర్చల కాలంలో ఈ సమస్యమీద ఒకసారి చర్చించడం అయిపోయింది. గత అరగంట క్రితమే కూడా స్పీకరు అనుమతించలేదు.

ఒకజిల్లా కలక్టరు ప్రైవేటు అతిథి గెస్టుహౌసు మార్చడానికై లక్షలో పోరం వెచ్చించడం అనుమతి అన్నారు.

అల్జీరియా సమస్య వెనకబడింది

లోక్‌సభలో శ్రీ నెహ్రూ ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 20

రాయబార కార్యాలయాలు అధికారస్థాయికు పెంచడం వల్ల అల్జీరియా సమస్య కొంత వెనకబడిందని లోక్‌సభలో ప్రధాని నెహ్రూ అన్నారు.

దాని నేపథ్యంలోనే బ్రహ్మోడ్డేస్టుల సమస్య మళ్లీ అల్జీరియా మళ్లీ పోరం వెనకడి దని అన్నారు అన్నారు.

శ్రీ శిబన్‌లాల్ సక్సేనా అరెస్టు

గోరఖ్‌పూర్, ఆగస్టు 19

పార్లమెంటు సభ్యుడు శ్రీ శిబన్‌లాల్ సక్సేనా తనవియోగకర్గం నుంచి తిరిగివస్తూండగా రాత్రి గోరఖ్‌పూర్ అరెస్టు చేయబడ్డారు.

పంటలను కుళ్ళుచేత చేపించి పెయ్యలను మూలకు ప్రోత్సహించి 200 ఎకరాల పైచిలుకు కాపరం చేయించిన కొందరు భూస్వాములు లిల్చిన తరఫున ఈ అరెస్టు జరిగినట్లు తెలుస్తుంది.

బృందావన్, ఆగస్టు 19

దేశంలో పారిశ్రామికాభివృద్ధితో పాటు ప్రైవేటు, అధ్యాత్మికాభివృద్ధి కూడా సాధించాలని నేడు ఒక సభ్యులు సభలో ఉపన్యాసించి శ్రీ రాధాకృష్ణన్ ప్రసంగించారు

1956 ఆగస్టు 21 మంగళవారం
దుర్ముఖినామ సంవత్సర
శ్రావణ శుద్ధ
పూర్ణిమ సా 6-7
ధనిష్ఠ రా. 11-6

విశాలాంధ్ర

మంగళవారం 21-8-56

పాకిస్తాన్‌లో రగులుతున్న గోళం

తూర్పు పాకిస్తాన్ మంత్రి వర్గానికి శాసనసభలో మెజారిటీ కన్పించలేదు అందుచేత బడ్జెట్టు ఆమోదించబడుతుందనే నమ్మకం లేనందున శాసనసభా సమావేశాన్ని మంత్రివర్గం ఆకస్మికంగా ముగింపు (ప్రొరోగ్) చేసింది; బడ్జెటు ఓడిపోతుందనే భీతితో, రాజ్యాంగనిబంధనలకు విరుద్ధంగా మంత్రివర్గం ప్రవర్తించింది.

ఈ రాజ్యాంగ విరుద్ధచర్యను నిరసించుతూ ఆగస్టు 27 తేదీన అసమ్మతి ప్రదర్శనాలు జరుపవలసిందిగా అవామీలీగ్ నాయకులు పిలుపిచ్చారు. పాకిస్తాన్ జాతీయ కాంగ్రెసు నాయకులు కూడ అదేవిధంగా పిలుపునిచ్చారు

తూర్పుపాకిస్తాన్ గవర్నరు ఫజుల్ హక్, మంత్రివర్గసభ్యులూ కేంద్ర ప్రభుత్వంతో సంప్రదించడానికి కరాచీ వెళ్ళారు అసెంబ్లీని రద్దుచేసి, అధ్యక్షపరిపాలన నెలకొల్పాలా? లేక తిరిగి ఎన్నికలు జరపాలా? అనే విషయమై తర్జనభర్జనలు జరుగుతున్నాయి.

పాకిస్తాన్ పాలకవర్గం, పెట్టుబడిదారీ వాదుల వైపు మొగ్గుతూ, తమదేశ శ్రేయస్సుకొరకు, ప్రజల మేలుకొరకు పనిచేసే విధానాన్ని పనాడో విడనాడింది అమెరికన్ యుద్ధోన్మాదులతో సైనిక కుడంబుడిక చేసుకొని, ఆగ్నేయాసియా కూటమిలోనూ, బాగ్దాద్ కూటమిలోనూ భాగస్వామిగా చేరింది తత్ఫలితంగా పాకిస్తాన్ ప్రజానీకానికి దూరమయింది.

తూర్పు పాకిస్తాన్ అసెంబ్లీకి 1954 లో జరిగిన ఎన్నికలలో ముస్లింలీగుపార్టీ పూర్తి పరాభవాన్ని పొందడంలో, ఆ సత్యం ప్రపంచానికంతటికీ తేటతెల్లమయింది దీనప్పటికీ ప్రజలచే ఎన్నుకోబడిన ప్రజామంత్రి వర్గాన్ని అధికారానికి రానివ్వకుండా పాకిస్తాన్ పాలకవర్గం అడ్డుపడింది కుట్రలద్వారా, ఒత్తిడిద్వారా ఫజుల్ హక్‌ను తిరగదీసి, అతడి సహాయంతో రాజ్యాంగసభలో మెజారిటీ సంపాదించుకుంది కొత్త రాజ్యాంగాన్ని ప్రకటించి హక్‌ను తూర్పు పాకిస్తాన్ గవర్నరుగా చేసింది చివరకు గత మే నెలలో తూర్పు పాకిస్తాన్‌లో మంత్రివర్గాన్ని ఏర్పరచి, శాసనసభాసమావేశాన్ని పిలిచింది. కాని శాసనసభలో బడ్జెటు వ్యాసయ్యే అవకాశం లేదని సమావేశాన్ని ఆకస్మికంగా ముగింపుజేసింది

తూర్పుపాకిస్తాన్‌లో తిరిగి ఎన్నికలు జరుపడానికి పాకిస్తాన్ పాలకవర్గానికి ధైర్యంలేదు సభీయుక్త నియోజకవర్గాలను రాజ్యాంగసభ ఆమోదించనందున జాతీయ కాంగ్రెసు పక్షం ఎదురు తిరిగింది. అందుచేత ఎన్నికలు జరిపితే ముస్లింలీగూ, దానితోచేరిన పార్టీలూ కూడ ఓడిపోతాయి, ఈ చెడద తప్పించుకోటానికి అధ్యక్ష పరిపాలన నెలకొల్పాలని పాలకవర్గం తయారవుతూంది

ఈ రాజకీయ గందరగోళం కేవలం తూర్పు పాకిస్తాన్‌కు మాత్రమే పరిమితమై లేదు పశ్చిమపాకిస్తాన్ ముఖ్యమంత్రి ఖాన్ సాహెబ్ నిర్మించిన రిపబ్లికన్ పార్టీనుండి కొందరుసభ్యులు ప్రతిపక్షంతో కలిశారు అందువల్ల పశ్చిమపాకిస్తాన్ మంత్రి వర్గానికి సైతం రాష్ట్ర అసెంబ్లీలో మెజారిటీ వున్నట్లు కన్పించదు

ఇక కేంద్ర ప్రభుత్వాధికారంలో వున్న మహమ్మదాలీ మంత్రివర్గం స్థితికూడా అంతంత మాత్రంగానే వుంది ముస్లింలీగ్ నాయకుడు ఒక ప్రకటన చేస్తూ తమ పార్టీ యికముందు ముఖ్యమంత్రిని బలపరచదన్నాడు

వీటన్నిటినీ బట్టి పాకిస్తాన్ రాజకీయాలు పూర్తి గందరగోళంలో వున్నాయని బోధపడుతుంది. దేశశ్రేయస్సును, ప్రజాక్షేమాన్ని విడనాడి, పాలకవర్గం ఏనాడైతే సామ్రాజ్యవాదుల అడుగులకు మడుగు లొత్తడానికి సిద్ధమయిందో అనాటినుండి రోజు రోజుకూ మరింత పూచిలో దిగుతోంది ప్రజాస్వామ్య సూత్రాలను మంటగలుపుతోంది ఎన్నికలు జరిపే దమ్ము లేక నిరంకుశంగా అధ్యక్ష పరిపాలనను ప్రజల నెత్తిన రుద్దడానికి తయారవుతోంది

పాకిస్తాన్‌లోని ప్రజాస్వామ్య వాదులు, ప్రజాక్షేమాన్ని కోరేవారు అందరూ కలసి, ప్రస్తుత పాలకవర్గం అనుసరించుతున్న వినాశకర విధానాన్ని ఓడించడానికి కృషి చేయాలిసివుంటుంది అపుడే పాకిస్తాన్ ప్రజలు తమదేశాన్ని సర్వమైన పంథాలో పయనింపచేయగలరు

అడవి భూములను సాగుకు ఇవ్వరాదట

కొందరు కాంగ్రెసు శాసనసభ్యుల తీర్మానం

కర్నూలు, ఆగస్టు 19

అడవి భూములను ఇటువైపు సాగుకు ఇవ్వరాదని నేడు ఆంధ్ర శాసనసభ్యులు కొందరు నిర్ణయించారు 30 మందికిపైగా శాసనసభ్యులు నేడు సమావేశమై ఈ సమస్యను గురించి చర్చలు జరిపారు

ఇప్పుడు సాగులోవున్న అడవి భూములను కొలిచివ్వాలి, పట్టాలివ్వాలి అన్న విషయంలో మాత్రం వారిలో భేదాభిప్రాయాలు వచ్చాయి అడవి భూములను సాముదాయక పీకుళ్ళుగా వుంచాలని కొందరన్నారు

ఈ శాసనసభ్యుల సమావేశానికి అటవీ శాఖామంత్రి శ్రీరందుల ఓబుల రెడ్డిగారు అధ్యక్షత వహించారు

ప్రభుత్వం స్వాధీనం చేసుకొన్న జమీందారీలలో రిజర్వు అడవుల కొద్దులను ఏర్పరచే కార్యక్రమాన్ని మరుగుగా సాగించడంకోసం ప్రభుత్వం అదనపు సిబ్బందిని నియమించ సంకల్పించినట్లు తెలుస్తోంది

ఆంధ్రదేశంలో ఇప్పుడు రెండు వేల చదరపుమైళ్ళ పంచాయితీ అడవులూ, స్వాధీనం అయిన జమీందారీలలోని మూడువేల చదరపుమైళ్ళ అడవులలోనూ మొత్తం 14,600 చదరపుమైళ్ళ అడవి వుంది ఇది రాష్ట్ర వైశాల్యంలో సూటింట 28 శాతంలో ఇందులో రిజర్వు అడవులు తొమ్మిదివేల చదరపుమైళ్ళు ఇది విస్తీర్ణంలో కాదాపు సూటికి 15 శాతంలో రాష్ట్ర విస్తీర్ణంలో కనీసం మూడవవంతుకైనా అడవులుగా వెంపొందించాలని ప్రభుత్వం సంకల్పం

ఆంధ్రప్రదేశ్ రాజధానిలో కార్యాలయాలకు ఏర్పాట్లు

ఆంధ్ర - హైద్రాబాద్ మంత్రుల సమావేశంలో నిర్ణయాలు

హైద్రాబాదు, ఆగస్టు 19

ఆంధ్ర రాష్ట్ర కార్యాలయాలన్నింటినీ నవంబరు ఒకటవతేదీనాటికి నూతన రాజధాని హైద్రాబాదు నుకు తరలించే ఏర్పాట్లనుచేయాలని, నూతన ఆంధ్రప్రదేశ్ పరిపాలనా స్వరూపాన్ని గురించి ఆంధ్ర హైద్రాబాదు మంత్రులు కొన్ని నిర్ణయాలు చేశారు వీరు రెండురోజులుగా జరుపుతున్న సమావేశాలు నేటి సాయంత్రంతో ముగిశాయి.

ఇప్పుడు కర్నూలు, మద్రాసు గుంటూర్లలోవున్న ఆంధ్రరాష్ట్ర ప్రధాన కార్యాలయాల నన్నిటిని తమనిర్ణయాలప్రకారం హైద్రాబాదు తరలిస్తారు.

ప్రభుత్వ ఉద్యోగులకు కావలసినంత గృహవసతి హైద్రాబాదులో కలదని మంత్రులు అభిప్రాయపడ్డారు ప్రభుత్వ ప్రధాన కార్యాలయాన్ని శాసనసభా భవనాన్ని ఇంకొంచెం పెద్దది చేస్తున్నారు శాసనసభ్యులకు గృహాలు నిర్మించాలని సంకల్పించారు.

నూతన ఆంధ్రప్రదేశ్ ఏర్పడగానే దాదాపు కొలుగుకుతేలుతుంది ఆంధ్ర ఉద్యోగులు హైద్రాబాదుకు తరలి వెళ్ళుటానికి వారందరికీ గృహసౌకర్యాలు కల్పించవలసి వున్నది నాన్ గెజిటెడ్ ఉద్యోగులకోసం వేయి ఇళ్ళు, జూనియర్ సిబ్బందికోసం వంద ఇళ్ళు వెంటనే కట్టవలసివుంది నాన్ గెజిటెడ్ ఉద్యోగులసౌకర్యార్థం 800 గృహాలగల సహకార కాలనీని తాత్కాలికంగా ప్రభుత్వానికి అప్పగించుతున్నారు. ఆంధ్ర ప్రదేశ్ నూతన రాజధానిలో గృహాల నిర్మాణం కోసం కేంద్ర ప్రభుత్వం 75 లక్షల రూపాయలను మంజూరు చేసింది

ఆంధ్రప్రదేశ్ హైకోర్టు హైద్రాబాద్‌లోనే వుంటుంది. దీనికి గుంటూరులో బెంచి ఆరేడు వుండబోదు

మంత్రులు తిరిగి సెప్టెంబరు ఆరు ఏడు తేదీలలో ఇక్కడ సమావేశమై అప్పటికి తలెత్తిన సమస్యలేమైనా వుంటే చర్చించి నిర్ణయాలు తీసుకొంటారు

సమావేశానంతరం హైద్రాబాదు ముఖ్యమంత్రి శ్రీ బూర్గుల రామకృష్ణరావుగారు పత్రికల వారితో ప్రసంగిస్తూ మొత్తం 12 మంది కార్యదర్శులలోనూ సలహాదారు తెలంగాణా వారుంటారనీ అలాగే మొత్తం పదిమంది రెవెన్యూబోర్డు సభ్యులలోను ముగ్గురు ఆంధ్రవారుంటే ఇద్దరు తెలంగాణావారుంటారనీ చెప్పారు రెవెన్యూబోర్డులోవుండే డెప్యుటీ మెంబరు కమిషనరు తెలంగాణావారై వుంటారన్నారు

నూతనరాష్ట్రం ఏర్పడేరోజున శ్రీ మోనప్పు రాష్ట్రపోలీసు ఇనస్పెక్టర్ జనరల్ పదవిని స్వీకరిస్తారని చెప్పారు

తెలంగాణానుంచి " పర్సోనల్ ఇతర ఉద్యోగుల విషయమై మాట్లాడుతూ ఈ సమావేశంలో ఆలోచించారు కార్యదర్శుల తయారుచేసిన పట్టికను కొద్ది మార్పులతో ఆమోదించారు

ఈ సమావేశంలో హైకోర్టు పబ్లిక్ సర్వీస్ కమిషన్లను గురించి కూడా ఆలోచించారనీ హైకోర్టు న్యాయమూర్తుల గరిష్ట సంఖ్య 15 గా నిర్ణయించారనీ శ్రీ రామకృష్ణరావుగారు చెప్పారు పబ్లిక్ సర్వీస్ కమిషన్‌లో ఎంతమంది సభ్యులుండాలో నిర్ణయించవలసిన బాధ్యత కేంద్రానికి అప్పగిస్తామన్నారు అందులో హైద్రాబాదు సభ్యుల నెంతమందిని చేర్చుతారో కూడా కేంద్రమే నిర్ణయిస్తుందన్నారు.

ఉద్యోగులకు కావలసినంత గృహాలు నిర్మించడంకోసం తగు స్థలాన్ని వెంటనే సేకరించాలని ఈ సమావేశంలో నిర్ణయించారన్నారు

ఈలోగా ఆంధ్ర హైద్రాబాదు అధికారులు నదరుమంతా కలుపుతిరికొన్ని పెద్ద భవనాలను పాలిస్తామనీ పెద్ద కార్యాలయాలను కాకాలిలంగా నెలకొల్పడానికి పనికివచ్చే భవనాలేమైనా వున్నాయేమో చూస్తారనీ చెప్పారు పరిమైన భవనాలు కనిపించిన తర్వాత వాటిని తీసుకొనడానికి కావలసిన చర్యలను గైకొంటూ వున్నారు

భారీ భవనాలను స్వాధీనం చేసుకొనడానికి వీలుగా హైద్రాబాద్ ప్రభుత్వం ఇటీవలనే ఒకచట్టంకూడా చేసింది. కార్యాలయాలకూ ఉద్యోగులకూ కావలసిన భవనాలు సులభంగానే దొరకగలవని తాము ఆశిస్తున్నట్లు రాష్ట్రపోలీసు ఇనస్పెక్టరు జనరల్ చెప్పారు

ఎసెంబ్లీ కాంగ్రెసు పార్టీలకు కొత్త నాయకుల ఎన్నిక

న్యూఢిల్లీ, ఆగస్టు 20

రాష్ట్ర శాసనసభల్లోని కాంగ్రెస్ పార్టీలను అక్టోబరు 15 ప్రాంతంలో సమావేశపర్చి, కొత్త నాయకుల్ని ఎన్నుకోవలసిందిగా కాంగ్రెస్ హైకమాండు ఆదేశించినట్టు తెలుస్తోంది

సమయదానం!

కర్నూలు, ఆగస్టు 20

ఆచార్య భావే బాబ పరంపరకు ఆంధ్ర శాసనసభ్యులు తమ సమయదానాన్ని జత చేర్చారు కాంగ్రెసు సభ్యుడు శ్రీ ఎస్ శ్రీనివాసరావుగారు నేడు శాసనసభలో మాట్లాడుతూ వినోబా భోధనల ననుసరించి స్వీకరణ సభ్యులకు "సమయదానాన్ని" అనుగ్రహించాలన్నారు అయితే స్వీకరణ దానం చేయ నిరాకరించడంతో సభ్యుల సభ్యులమధ్య ఆయన కూర్చొనవలసి వచ్చింది

మహాగుజరాత్ విద్యార్థి పరిషత్తు స్థాపన

బరోడా, ఆగస్టు 19

ఇక్కడికు 15 మైళ్ళ దూరంలో ఉన్న ఆనంద్‌లో శ్రీ హరిదాస్ పాండ్యా అధ్యక్షతన మహా గుజరాత్ విద్యార్థి పరిషత్తు నిన్న జరిగింది.

ఎదుగూ బొదుగూలేని ఆంధ్ర ఆర్థిక వ్యవస్థ

ప్రథమ పంచవర్ష ప్రణాళికా కాలంలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి సమీక్ష

(విశాలాంధ్ర విశేషం)

కర్నూలు, ఆగస్టు 19

"అపారమైన పరాజయపథ వినియోగింప బడక, పరిశ్రమల అభివృద్ధిలేక, ఆంధ్ర రాష్ట్ర ఆర్థికవ్యవస్థ ఎదుగు బొదుగులేక తుండాగ్రస్తంఉన్నదేగాక ప్రథమ పంచవర్ష ప్రణాళిక ఈ పరిస్థితిని చక్కబరచడానికి ఎక్కువ తోడ్పడలేదు" ఈ అభిప్రాయం, ప్రణాళికాభివృద్ధిసంవత్సరంలో ప్రథమ పంచవర్ష ప్రణాళికపై ఆంధ్ర ప్రభుత్వం ప్రకటించిన ఒక సమీక్షలో వెలువడ్డాయి యుద్ధానంతరం కాయమారైన మనకేక ఆర్థిక వ్యవస్థపై పద్దుబాటు చేయలేక పరిమిత లక్ష్యంతో రచించబడినందువల్లనూ, ప్రణాళికా మధ్యకాలంలో ఆంధ్ర రాష్ట్రం ఏర్పడినందువల్లనూ మొదటి పంచవర్ష ప్రణాళిక ఆంధ్రరాష్ట్రపరిధులను తీర్చలేకపోయిందనీ, అయినప్పటికీ మన భవిష్యత్ కార్యక్రమాన్ని నిర్ణయించుకొనడానికై ఈ ప్రణాళిక సాధించినదేమో ఒక పాలి చెనరిగి చూచుకోవడ మవసరమని ఈ సమీక్షలో తెలియజేశారు.

ఆంధ్రరాష్ట్ర ప్రథమ పంచవర్ష ప్రణాళికకు 64 82 కోట్లు ఖర్చు పెట్టాలని స్థానికక్రమపక్ష నిర్ణయం చేయగా 64 60 కోట్లు ఖర్చయింది నీటి వనరులు విద్యుచ్ఛక్తి, వ్యవసాయం గ్రామాభివృద్ధి మొదలగు ప్రధాన అభివృద్ధి పథకాలకు అనుకొన్న ప్రకారం అమలు జరిగినవి, పరిశ్రమలు, విద్యా వైద్యాది సాంఘిక సంక్షేమ పథకాలు మాత్రం అలా జరగలేదు ప్రణాళికలో నిర్ణయించిన మొత్తాలకన్న కొద్దిగా తక్కువే నీటిపై ఖర్చుపెట్టారు ఖర్చు వివరాలు స్థూలంగా క్రిందపట్టికలో పొందుపరచారు

చేసిన వ్యయం కొంతవరకు సద్వినియోగపరచి నట్టివట్లు సమీక్షలో పేర్కొంటారు 9950-51 లో పారిశ్రామికంలో సాగుయినభూమి విస్తీర్ణం 178 83 లక్షల ఎకరాలు, 53-54 సంవత్సరానికి ఈ విస్తీర్ణం 183 70 లక్షల ఎకరాలకు హెచ్చింది 50 51 లో నీటిపారుదల సౌకర్యమున్న భూమి 49 9లక్షల ఎకరాలయితే, 1953-54కు 55 20లక్షల ఎకరాలకు హెచ్చింది పత్తిపంట ఈ 5 ఏళ్ళలో 7 లక్షల ఎకరాలనుండి 7 లక్షల 11 వేల ఎకరాలకు పెరిగింది (14 వేల చొప్పున పెరిగిందన్నమాట) కూలివిత్తుల ఉత్పత్తి 8 29 లక్షల టన్నులనుండి 8 38 లక్షలకు పెరిగింది

విద్యుచ్ఛక్తి ప్రణాళికా కాలంలో 21 400 కిలోవాట్లనుండి 62,1200 కిలోవాట్లకు పెరిగింది విద్యుచ్ఛక్తి సరఫరాచేయబడినగ్రామాలసంఖ్య 205 నుండి 681 కి హెచ్చింది ప్రణాళికా ప్రారంభంలో తలకు 2 5 యూనిట్లు ఖర్చయ్యేది ఇప్పుడు తలకు యూనిట్లు ఖర్చవుతున్నది.

విద్య ఈ అయిదేండ్లలో 1500 నూతన ఆధార, ఆధారేతర ప్రాథమిక పాఠశాలలు స్థాపించారు విద్యార్థులకు ఉద్యోగావకాశాలు కల్పించేందుకై గడచిన రెండేళ్ళలో 1829 ఏకోపాధ్యాయ పాఠశాలలను స్థాపించారు బేసిక్ ట్రైనింగ్ స్కూళ్ళలో విద్యార్థులసంఖ్య 1256 నుండి 2926 కు హెచ్చింది

వైద్యం ప్రణాళికా కాలంలో ఆసుపత్రులలో పడకలసంఖ్య 9 వంతులు పెరిగింది విశాఖపట్నంలో 200, ఏలూరులో 250, కర్నూలులో 50, ఇతర ప్రభుత్వ ఆసుపత్రులలో 400

[లక్షలలో]

అభివృద్ధి పథకాలు	ప్రణాళికలోని మొత్తం	ఖర్చుపెట్టిన మొత్తం	శాతాలలో మొత్తంలో ఖర్చు-శాతం
వ్యవసాయం, గ్రామాభివృద్ధి	760 68	787 47	108 58
నీటివనరులు, విద్యుచ్ఛక్తి	8,977 72	8,979 64	100 04
పరిశ్రమలు	79 82	76 41	95 78
రవాణా	224 22	2 8 75	102 02
సాంఘిక సంక్షేమం	1288 77	1281 80	99 71
ఇతర పథకాలు	156 00	156 00	100 00
మొత్తం —	6432 16	6459 57	100 42

విద్యుచ్ఛక్తి పథకంపై ప్రణాళికలో నిర్ణయించిన మొత్తంకన్న కొద్దిగా తక్కువ ఖర్చుపెట్టినప్పటికీ మిగిలిన మొత్తం ఇక్రిగేషన్ ప్రాజెక్టులపై అదనంగా ఖర్చు పెట్టారు సాంఘిక సంక్షేమ పథకాలలో అనుకొన్న మేరకు ఖర్చుపెట్టనిది విద్య, వైద్య గృహనిర్మాణ పథకాలకు ఇందులో వైద్యాభివృద్ధి పథకాల విషయంలో ఎక్కువ వ్యత్యాసాలు సంభవించింది

వ్యవసాయం, నీటివనరుల అభివృద్ధిపై ప్రణాళికను అమలుజరిపే యంత్రాంగాన్ని విస్తరిస్తూ, జిల్లా స్థాయిలో ఏర్పాటు చేయబడిన జిల్లా ప్రణాళికా సంఘాలు, రాష్ట్ర ప్రణాళికా సలహాసంఘం, కమ్యూనిటీ బ్లాక్ ప్రణాళికా అభివృద్ధి సంఘాలు ప్రణాళికా పథకాలనుగురించి చర్చించి సలహాలు ఇవ్వడం, అవి ఎలా అమలు జరుగుతున్నవో పరిశీలనలోకనుచేసి తగినమార్పులను ఇవ్వడం జరుగుతున్నదని అన్నారు.

హైద్రాబాదుకు ఆంధ్రకార్యాలయాల తరలింపు

శాసనసభలో శ్రీ గోపాలరెడ్డి వివరణ

కర్నూలు, ఆగస్టు 20

తాత్కాలికపట్టణ ఉండి పనిచేస్తున్న ఆంధ్ర ప్రభుత్వ కార్యాలయాలన్నీ ఇక శాశ్వతంగా హైద్రాబాదుకే తరలించడానికి ఆంధ్ర - హైద్రాబాద్ మంత్రుల సమావేశంలో నిర్ణయించారని ముఖ్యమంత్రి శ్రీ గోపాల రెడ్డిగారు నేడు శాసనసభలో తెలియజేశారు.

కాంగ్రెసు సభ్యుడు శ్రీ తిమ్మయ్యకు రెడ్డి అడిగిన సమాచారానికి శ్రీగోపాలరెడ్డి సమాధానం యిస్తూ ప్రస్తుతం కర్నూలు, మద్రాసు, గుంటూరులలో ఉన్న కార్యాలయాలన్నీ తరువాత నాటికి నేడో రేపో ఆ తేదీగా హైద్రాబాదుకు తరలించబడతాయన్నారు.

ముఖ్య పదవులకు ఉద్యోగుల నియామకం, ఇతరత్ర ఖాళీగల ఉద్యోగుల నియామకం తదితర అంశాలపై చేసిన నిర్ణయాలు రహస్యమైనవి గనుక వెల్లడించడానికి వీలులేదన్నారు

అంతకు కమ్యూనిస్టుపార్టీ ఉపనాయకుడు శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లుగారు అధ్యంతరం తెలుపుతూ ముఖ్యఉద్యోగుల నియామకం గురించి ఇప్పటికప్పుడే పత్రికల్లో కొంత సమాచారం వెలువడిందన్నారు

స్పీకరు ఈ అధ్యంతరాన్ని త్రోసి వేశారు

విశాలాంధ్ర వారోత్సవం సన్నాహాలు

హైద్రాబాద్, ఆగస్టు 20

ఆంధ్ర ప్రదేశ్ కమ్యూనిస్టు కమిటీ కార్యాలయం యీ కింద ప్రకటన చేస్తున్నది

సెప్టెంబరు 1 నుండి జరుగనున్న విశాలాంధ్ర పత్రిక, సాహిత్యవారం సందర్భంగా జరుగుతున్న సన్నాహాల గురించి పార్టీలు యిప్పటికిప్పుడే చేపడుతున్నాయి విజయవాడలో ప్రస్తుతం సమావేశమౌతున్న కృష్ణాజిల్లా కమిటీ యీ విషయం చర్చించింది ఈ వారోత్సవాలు జయప్రదం చేయడానికి సన్నాహాలు చేస్తున్నది గ్రామ యూనిట్లన్నింటినీ కదిలించాలనీ, వేలాదిగా పుస్తకాలు అమ్మటమంటే నిర్ణయించింది ఇప్పటివరకు యీ క్రింది పుస్తకాలు తీసుకోబడ్డాయి

గన్నవరం తాలూకా	రూ. 1500/-ల	పుస్తకాలు
దివి తాలూకా	రూ. 1400/-ల	"
గుడివాడ	రూ. 1000/-ల	"
విజయవాడ	రూ. 1200/-ల	
	మొత్తం రు. 5100/-లు	

కామ్రేడ్స్!

విశాలాంధ్ర వారోత్సవం ప్రారంభం గావడానికి పెద్దగా వ్యవధిలేదు. ఈ క్షణంనుండి సన్నాహాలు తీవ్రతరం చేయాలి. గ్రామయూనిట్లను కదలించడం, దళాలనిర్మాణం తీవ్రతరం అత్యవసరంగా పూర్తిచేయాలి

* మీ మీ ప్రాంతాల్లో, గ్రామాల్లో జరుగుతున్న సన్నాహాల గురించి వెంట వెంటనే తెలియజేయండి!
* విశాలాంధ్ర పత్రిక కార్యాలయం అడ్రసుకే వార్తలు పంపండి!
* పత్రిక అమ్మకాన్ని పెంచడానికీ, పుస్తకాలు విస్తృతంగా అమ్మడానికీ తీవ్రప్రయత్నం చేయండి!

ప్రథమప్రణాళిక కాలంలో ఆంధ్ర వ్యవసాయస్థితి

చెప్పదగినంతగా పెరగలేదని రెవిన్యూబోర్డు ప్రకటన

(విశాలాంధ్ర విశేషం)

కర్నూలు, ఆగస్టు 19

ఆంధ్రరాష్ట్ర 1953-54 లో తొలి ప్రథమ పంచవర్ష ప్రణాళికా కాలంలోని మిగిలిన కాలంలో సంవత్సరాలలోనూ చెప్పదగినంతగా పెరుగుతున్న వ్యవసాయోత్పత్తి పెరగలేదని రెవిన్యూబోర్డువారు పంటలనమూనాల తయారు చేసిన నివేదికలోని అంశాలవల్ల తెలుస్తున్నది 1953 లో మొత్తం పంట నూటికి 8 వంతులు పెరిగిందేగాని స్వతంత్రమయిన తరువాత పంటల మనుగడలో పండినదని భావించబడుతున్న 1949-50 సంవత్సరంతో పోల్చిచూచినప్పుడు ఆంధ్రలో మొత్తం పంట 50 51 లో నూటికి 2 9 పాళ్లు పెరిగింది, 51 52 లో 1 పాలు, 52-53 లో 10 2 పాళ్లు తగ్గిపోయింది, 53-54 లో 8 పాళ్ళు 54-55 లో 1 1 పాళ్లు మళ్ళీ హెచ్చింది కాని నవేదికలో 49-50 సంవత్సరంతో పోల్చినప్పుడు దేశంలో పంట విస్తీర్ణం ఉత్పత్తి పెరిగిందనీ, ఈ పెరుగుదలకు ప్రధానమైనకారణాలు కాలపరిస్థితులు అనుకూలించడము, నీటి వనరుల పౌకర్యాలు అభివృద్ధి చెందడం, రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులు అనుసరించడమూ, వారికి ఎన్నో రూపాలలో సహాయం ప్రభుత్వం అందించడమూ అనే అభిప్రాయాన్ని రెవిన్యూబోర్డువారు వెల్లడించారు నివేదికలోని ముఖ్యాంశాలిని ప్రణాళికా రచనకు ఉత్పత్తిస్థాయి పెరుగుతున్నదా లేదా అనే విషయాన్ని జాగ్రత్తగా అధ్యయనంచేయడం అవసరం ఇందుకోసం ఎనుదు దినుదు ఉత్పత్తి మామూలుగా ఉన్న ఒక సంవత్సరం ప్రమాణంగా తీసుకొని తరువాత సంవత్సరాల ఉత్పత్తిస్థాయిని ఆసంవత్సరం ఉత్పత్తితో పోల్చిచూడడం మామూలు స్వతంత్రం వచ్చినతరువాత 49-50 వ సంవత్సరాన్ని ప్రమాణంగా స్వీకరించాలనీ, దీనితో 1950-51 నుండి 1954-55 వరకూగల ఐదు సంవత్సరాల ఉత్పత్తిని పోల్చిచూడాలని కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ ఆహారశాఖవారు సూచించారు అందుపై ఆంధ్రకు సంబంధించినంతవరకు వ్యవసాయోత్పత్తికి సంబంధించిన సూచికలను రెవిన్యూబోర్డు తయారు చేసింది.

ఈ ఉత్పత్తి సూచికలు ఆంధ్రలో ప్రధానమయిన 25 పంటలకు సంబంధించినవి ఆంధ్రలో మొత్తం సాగుఎకరాల్యోగ్య భూమిలో సూటికి 54 పాళ్ళు ఈ 25 పంటలు క్రింద కప్పబడి ఉన్నాయి కేంద్ర ఆహారశాఖవారు సూచించిన 18 పంటలుకాక ఆంధ్రలో ముఖ్యమైన ఈ క్రింది పంటలకుకూడా రెవిన్యూబోర్డు లెక్కలు తీసుకొన్నారు (1) కొర్ర (2) వరగు (3) చామ (4) పెసర (5) మినుము (6) కంది (7) ఉల్లిగడ్డ ఈ పంటలను ఆహారపంటలనీ, ఆహారేతర పంటలనీ విభజించారు ఆహార పంటలను కట్టు, త్రృణధాన్యాలు, అపరాలు క్రింద విభజించారు ఆహారేతర పంటలను నూనెగింజలు, వాణిజ్యపంటలు ప్రత్తి, గోగు వగైరా యితరములు అని మూడు రకాలపంటలుగా విభాగం చేశారు

ఆంధ్రలో వ్యవసాయోత్పత్తి ఎట్లున్నదో యీ క్రింది పట్టిక జూచి తెలుస్తున్నది

సంవత్సరం	ఆహార ధాన్యాలు	ఆహారేతర పంటలు	అన్ని వ్యవసాయ పంటలు
1949—50	100	100	100
50—51	95 9	108 8	102 9
51—52	94 9	102 2	99 0
52—53	98 1	88 4	89 8
53—54	123 5	96 0	108 0
55—56	108 6	89 3	101 1

1951-52, 52-53 సంవత్సరంలో కరువువల్లనూ, ఇతర అతివృష్టులవల్లనూ, పంటలకు సంబంధించిన వ్యాధులవల్లనూ ఉత్పత్తి పడిపోయింది. అధికవర్షాలవల్లనూ కూడా పంటలు దెబ్బతిన్నవి

53-54 లో ఆహారపదార్థాల ఉత్పత్తి సూటికి 23.5శాతం పెరిగింది కాని పరిస్థితులుఅనుకూలించడం, ప్రణాళికా పథకాలు అమలు జరపడం, రైతులు జపాన్ పోషాను పద్ధతి మొదలగు ఆధునిక పద్ధతులను అభివృద్ధిచేయడం ఈ పెరుగుదలకు కారణంగా నివేదికలో తెల్పబడింది

1950-51 లో వ్యాపార పంటలకు మంచి ధరలు పలకడంవల్ల ఈ పంటల ఉత్పత్తి పెరిగిందనీ 52-53 లో వీటి ధరలు విపరీతంగా పడిపోయినందువల్ల వీటి ఉత్పత్తికూడా బాగాపడిపోయిందనీ నివేదిక తెల్పుతున్నది

1949 - 50 నుండి ఆధారంగా తీసుకొన్నప్పుడు ఆంధ్రలో మొత్తం వ్యవసాయోత్పత్తిలో ఆహార ధాన్యాల ఉత్పత్తి 43 63%, ఆహారేతర పరకల ఉత్పత్తి 56 37% ఇందులో పట్టు అగ్రస్థానం వహించినది ఇది ఉత్పత్తిలో 26 16%, తరువాత స్థానం వేరుశెనగ 20 17% మూడవస్థానం పొగాకు 9 51%, తరువాత మిర్చి, చెరకు వస్తాయి (5 87%, 3 85%) కరిపంట 1953-54 లో 29 9% పెరిగినట్లు పంటలవారీ ఉత్పత్తి తెలియజేస్తే పట్టిక తెల్పుతున్నది కాని 1954-55లో నష్టపంట 0 3% పడిపోయింది ఈ నివేదికలో ఉత్పత్తి సూచికను తెల్పే చిత్రపటం కూడ ఉన్నది

కమ్యూనిస్టు రాజ్యాల బేషరత్తు సహాయం

నరోదమ్ ప్రకటన

కరాచీ, ఆగస్టు 20

కంబోడియాను సోవియట్ రష్యా, చెకోస్లోవాకియా, పోలెండ్‌లు ఆర్థిక సహాయం ఇవ్వడానికి సంసిద్ధత తెలిపాయని ప్రిన్స్ నరోదమ్ సిహనూక్ నేడిక్కడ ప్రకటించారు

సోవియట్ రష్యాలోనూ, తూర్పు యూరపు రాజ్యాలలోనూ పర్యటించి స్వదేశానికి తిరిగిపోతూ నరోదమ్ దమ్ దమ్ విమానాశ్రయంలో పత్రికా విలేఖరులతో ప్రసంగిస్తూ, "కమ్యూనిస్టు రాజ్యాలిచ్చే సహాయానికి షరతులు లేవు లేవన్నారు ఇప్పటికప్పుడే చైనానుంచి కంబోడియాకు సహాయం వస్తుందని"కూడా ఆయన అన్నారు.

ఆంధ్రప్రదేశ్ ఫిల్మ్ ప్రదర్శకుల సంఘం

విజయవాడ, ఆగస్టు 20

ఈ రోజున టెక్నికలర్ థియేటర్‌లో ఆంధ్ర చలనచిత్ర ప్రదర్శన విశారదుడు శ్రీ పోతిన శ్రీనివాసరావు పాత్రుడుగారి అధ్యక్షతన జరిగిన ఆంధ్రప్రదేశ్ చలనచిత్ర ప్రదర్శకుల సమావేశంలో "ఆంధ్ర ప్రదేశ్ ఫిల్మ్ ఎగ్జిబిటర్స్ అసోసియేషన్" అనే సంస్థను ఏర్పాటు చేయడానికి నిర్ణయించారు

సభకు ఆంధ్రదేశం నలుమూలలనుంచీ ప్రతినిధులు వచ్చారు

మహాసభకు, ఈ సంస్థకు నిబంధనలు రచించి తయారుచేయడానికి సభ్యులను చేర్చించడానికి అధికారమిస్తూ ఉపసంఘాన్ని నియమించారు అందులో శ్రీ టి. ఆదినారాయణ (రామా టాకీస్ విజయవాడ), రాజ వెంకటరామయ్య (శ్రీనివాస సినిమా గుడి

(తరువాయి 4 వ పేజీలో)

స్వతంత్ర న్యాయమండలి ఆరవ వార్షికసభ

విజయవాడ, ఆగస్టు 17

విజయవాడ గిరిపురంలో స్వతంత్ర న్యాయమండలి ఆరవ వార్షికోత్సవం శ్రీ జస్టిస్ న్ఎ వీరరాఘవయ్య బి ఏ, బి యల్ గారి అధ్యక్షతన 15 వ తేదీన జరిగింది

ఈ సభలో శ్రీ వె చూడేశ్వరరావు, పాలుత్తి సుబ్బయ్య, టి. వెంకటేశ్వరరావు, ధర్మారావు శాస్త్రులుగారూ, నాటుకిళ్లను ప్రోత్సహించేటట్లు ప్రభుత్వం పైవత్తిడి తీసుకొస్తున్నారు. అధ్యాపకులు సూట్లాడుతూ, పేదప్రజల ఆర్థిక కష్టాలు జాలుపడినప్పుడే దేశంలో అన్నిరకాలైన కళల అభివృద్ధి, శాస్త్రములన్ని, దానికిప్పుతున్న ధనవంతులున్నారనే పేదప్రజలు ప్రభుత్వం తోక రాజులనే అనుకుంటున్న గురించి చెప్పారు మండలివారి అభినందనలతో సభ ముగిసింది

బెజవాడ ధరలు

విజయవాడ, ఆగస్టు 20
(మధ్యాహ్నం గం. 1 వరకు)

బంగారం ధరలు

ఫైనెస్ట్	104	8 0
మేలిమి	103	8 0
నగరము	69 0 0	జాన్ 68 0 0
స్టాండర్డ్ 100 తులములు	178	0 0
1 తులము	1	12 6

ధాన్యం ధరలు

24 నెంబరు	27	8 0
మోటాబాణాలు	26	12 0
12 నెంబరు	26	12 0
తక్కువ	26	12 0
మీడియం	25	4 0
కోకానాడ	25	4 0

నూనె ధరలు

24 నెంబరు	65	0 0
మంచినాణ్యం	60	0 0
12 నెంబరు	59	0 0
తక్కువ	59	0 0
మీడియం	57	8 0
కోకానాడ	57	8 0

అపరాల ధరలు

మినుములు 240 పౌం	68	8 0
కందులు	40	0 0
నల్లపెసలు (మూటాది)	43	8 0
పచ్చపెసలు 280	42	0 0
పచ్చపెసలు (చిట్టిది)	40	0 0
పెసరపప్పు (కేశవాలి)	41	0 0
పెసరపప్పు (మంచాల)	37	0 0
శనిగపప్పు 90 పౌండ్లు	38	0 0
తువరపప్పు	81/-	84 0 0
ఉడుపాలు	89/-	0 0
మసూర (ఉత్తమాన్నము)	91	15 9
వెల్లుల్లి మంచిది 4-8-0,	5	8 0
మిర్చి ,, 17/-	23	0 0
నీరుల్లి ,,	12	0 0
పెద్దల్లి ,,	8	8 0
చింతపండు (మంచిది)	5 0-0- 6	8 0
నువ్వులు మూట (మంచిది)	34	0 0
కొబ్బరినూనె డబ్బా	27	0-0
వేరుశెనగ పప్పు 177 పౌం	60/12-	62/-
,, మూట మంచిది	17	0-0
,, కోత 160 పౌం	16	12 0
,, తక్కువకంటి 160 పౌం	18	0 0
కొబ్బరికాయలు 1000	142/-	145 0 0
పసుపు పుట్టి	190/-	195 0 0
నంచలు 100	108	8 0
ఫార్వర్డ్ ,,	100	0 0

రాజకీయఖైదీల విడుదల

నూతన రాష్ట్రావతరణ సందర్భంలో జరగాలని రాష్ట్ర రైతుప్రతినిధులసభ విజ్ఞప్తి

కర్నూలు, ఆగస్టు 17

ఇటీవల ఇక్కడ జరిగిన ఆంధ్ర రాష్ట్ర రైతుసంఘం ప్రతినిధుల సభలో ఆమోదించబడిన తీర్మానాలు

ఆంధ్ర - తెలంగాణా ప్రాంతాల విలీనీకరణలో ఆంధ్ర ప్రజలు ఆశపడుతున్నది ఆంధ్ర జాతీయరాష్ట్ర తక్షణ ఏర్పాటుగా కంటున్న కలలు నేడు వాస్తవరూపం ధరించనున్నాయి ఆంధ్రప్రజలే అవతరణ దినం తెలుగు ప్రజలందరికీ పర్వదినంగా వుంటుంది.

